# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్టాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం


కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 234 | హైదరాబాద్ | ఆదివారం | 08- 12 -2024 | పేజీలు - 6 | వెల.4/-


## తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై వివాదం

- రేవంత్ రెడ్డి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నా
- డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టను ఆపాలి
- ప్రముఖ రచయిత జూలూరి గౌరీశంకర్
- హైకోర్టును ఆశ్రయించిన జూలూరి గౌరీశంకర్
- ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని పిటిషన్
- విగ్రహ ప్రతిష్ట నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని వినతి
- హైకోర్టు తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ!



**హైదరాబాద్, డిసెంబర్(ప్రజాక్షేత్రం:**

తెలంగాణ తల్లి విగ్రహ వివాదం ముదురుతూనే ఉంది. బతుకమ్మ లేకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మేధావులు గళం విప్పుతున్నారు. రేవంత్ రెడ్డి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నారు. నూతన తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రముఖ రచయిత జూలూరి గౌరీ శంకర్ హైకోర్టును ఆశ్రయించారు. డిసెంబర్ 9న సచివాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టను ఆపాలని పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులను తెలంగాణ ప్రజలు, మేధావులు, రచయితలు,కవులు, కళాకారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. విగ్రహంలో మార్పులు అంటే తెలంగాణ అస్తిత్త్వం జరుగుతున్న దాడిగా తెలంగాణ సమాజం భావిస్తుంది. తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్చడంతో రాష్ట్ర ప్రజల మనోభావాలు మిగతా 2లో..

# కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష పాత్రను పోషించారా?



## - బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి


- గెలిస్తే ఉప్పొంగడం...
  ఓడితే కుంగిపోవడమా కేసీఆర్?
- కేసీఆర్ స్థాయికి కుంగిపోవడం తగదు
- ఓడిపోగానే ఫాంహౌస్‌కు వెళ్లిపోయారు
- కేసీఆర్ గాలి బ్యాచ్‌ను తమ పైకి వదిలి వెళ్లారు
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- నల్గొండలో కాంగ్రెస్ విజయోత్సవ సభ నిర్వహణ
- మీరు దొంగల బండి ఎక్కితే
  మీపై ఉన్న గౌరవం పోతది
- కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్‌కు సూచన



**నల్గొండ,డిసెంబర్7(ప్రజాక్షేత్రం:**

ఈ ఏడాది కాలంలో కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష నేతగా తన పాత్రను పోషించారా? బీఆర్ఎస్ హయాంలో తమ ఎమ్మెల్యేలను లాక్కుంటే వెనుకడుగు వేయకుండా పోరాడామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గెలిస్తే ఉప్పొంగిపోవడం... ఓడితే కుంగిపోవడం కేసీఆర్ స్థాయికి తగదన్నారు. తాను గతంలో ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ ప్రజల్లోనే ఉండి ఎంపీగా గెలిచానన్నారు. కానీ కేసీఆర్ ఒక్కసారి ఓడిపోతే కుంగిపోయి ఫాంహౌస్‌లోకి వెళ్లారని ఎద్దేవా చేశారు. నల్గొండలో నిర్వహించిన కాంగ్రెస్ విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ గాలి బ్యాచ్‌ను తమ పైకి వదిలి వెళ్లారని మండిపడ్డారు. ప్రభుత్వం ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా వద్దంటున్నారని, అలా చేస్తే తెలంగాణ ముందుకు ఎలా వెళుతుందని ప్రశ్నించారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా నిధులు వేస్తామని... రైతుల ఖాతాల్లో డబ్బులు పడుతుంటే బీఆర్ఎస్ నేతల గుండెలు లబ్‌డబ్ అంటూ కొట్టుకోవాలన్నారు. రైతులు సన్నాలు పండించాలని విజ్ఞప్తి చేశారు. ఎయిర్ పోర్టుకు కూతవేటు దూరంలో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. మూసీ ప్రక్షాళన మిగతా 2లో...

## తెలంగాణను మరోసారి భూప్రకంపనలు




**హైదరాబాద్,డిసెంబర్7(ప్రజాక్షేత్రం:**

తెలంగాణను మరోసారి భూప్రకంపనలు వణికించాయి. మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం 1.22 గంటల ప్రాంతంలో కొద్ది సెకండ్ల పాటు భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 3.0గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. కౌకుంట్ల మండలం దాసరిపల్లి సమీపంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. దీని ప్రభావంతో కృష్ణ పరివాహక ప్రాంతంలో, జూరాల ప్రాజెక్టుకు ఎగువ, దిగువన ప్రాంతాల్లో భూప్రకంపలు వచ్చాయి. మూడు రోజుల కిందట కూడా తెలుగు రాష్ట్రాల్లో భూప్రకంనపలు సంచలనం సృష్టించాయి. రిక్టర్ స్కేలుపై 5.3 తీవ్రతతో గోదావరి పరివాహక ప్రాంతాల్లో వచ్చిన ఈ భూకంపం కారణంగా తెలంగాణలోని హైదరాబాద్, హనుమకొండ, వరంగల్, మిగతా 2లో...

## స్కూల్ బాత్‌రూంలో యాసిడ్

- రక్తపు వాంతులు
  చేసుకున్న విద్యార్థులు
- చింతల్‌లోని శ్రీచైతన్య
  పాఠశాలలో ఘటన

2 లో



## మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి




- ఏటా రూ. 20వేల కోట్ల వడ్డీలేని రుణాలు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్,డిసెంబర్(ప్రజాక్షేత్రం:**

మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని... ఇందులో భాగంగానే ఏటా రూ. 20వేల కోట్ల వడ్డీలేని రుణాలను అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల మేర రుణాలు మిగతా 2లో...

## కాంగ్రెస్ పాలనపై అప్పుడే బోర్

- మళ్లీ అధికారం బీఆర్ఎస్‌కే
  ఓ సర్వే ప్రతినిధి వెల్లడి
- షార్ట్‌ఫిల్మ్ ప్రివ్యూ కార్యక్రమంలో
  మాజీ మంత్రి కేటీఆర్

2 లో



## మరో 15 ఏళ్లు మాదే అధికారం

- ఏడాది పాటు అద్భుతమైన పాలన
- రానున్న సంవత్సరాలకు ప్రణాళిక సిద్ధం
- తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు
  మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,డిసెంబర్7(ప్రజాక్షేత్రం:**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకుంది. నేతలంతా విజయోత్సవాలు చేసుకున్నారు. ఈ క్రమంలో కీలక వ్యాఖ్యలు చేశారు తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్. ఈ ఐదేళ్ళు కాదు.. రానున్న మరో పదేళ్లు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందన్నారు.తెలంగాణలో ప్రభుత్వం కొలువు తీరి ఏడాది సందర్భంగామాట్లాడారు. ఏడాది పాటు అధ్బుతమైన పాలన అందించామన్నారు. రానున్న సంవత్సరాలకు ప్రణాళిక సిద్ధమైందన్నారు.



వాటిని త్వరలో అమలు చేస్తామన్నారు. మా ప్రభుత్వానికి ఇప్పటికైతే ఐదుకి 4. 5 మార్కులు ప్రజలు ఇస్తున్నారని వివరించారు. ఈసారి గ్రేటర్‌లో కాంగ్రెస్‌దే హవా ఉండబోతోందన్నారు టీపీసీసీ. లోకల్ బాడీ ఎన్నికల్లో 80 సీట్లు గెలుచుకుంటామని ధీమా వ్యక్తం మిగతా 2లో...

## నిబంధనల ప్రకారం కోడెల పంపిణీ

- దుష్ప్రచారం చేస్తే చర్యలు తప్పవు
- వేములవాడ వివాదంపై
  మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్,డిసెంబర్7(ప్రజాక్షేత్రం:**

వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని కోడెలను అక్రమంగా విక్రయించినట్లు వచ్చిన వార్తల్లో నిజంలేదని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే రీతిలో కుట్రపూరితంగా దుష్ప్రచారం జరిగిందంటూ, ప్రచారంలో ఉన్న వార్తలను ఖండించారు. గత ప్రభుత్వ హయాంలో వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు సమర్పించిన కోడెల సంఖ్య పెరుగుతుండటంతో కోడెల నిర్వహణ భారంగా మారి చాలా



కోడెలు మరణించిన విషయాన్ని మంత్రి కొండా సురేఖ గుర్తు చేశారు. ఈ క్రమంలో భక్తుల విన్నపాల మేరకు మొక్కుల రూపంలో భక్తులు సమర్పించిన కోడెల నిర్వహణ నిమిత్తం విధివిధానాలను రూపొందించేందుకు ఆరు నెలల క్రితం మే నెలలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, వేములవాడ ఆలయ ఈవో కన్వీనర్‌గా, పలువురు ఇతర మిగతా 2లో..

ప్రజాక్షేత్రం PRAJA KSHETRAM



# కూటమికి సారథ్యం వహిస్తా

- ఇండియా కూటమికి నాయకత్వం వహించేందుకు సిద్ధం
- భాగస్వామ్య పక్షాలు కోరితే సిద్ధంగా ఉన్నా..
- చానల్ ఇంటర్వ్యూలో మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు
- మమతా బెనర్జీ ప్రకటనపై భాగస్వామ్య పక్షాల మిశ్రమస్పందన





**కోల్‌కత్తా, డిసెంబర్7(ప్రజాక్షేత్రం:**

ఇండియా కూటమికి నాయకత్వం వహించేందుకు సిద్ధంగా ఉన్నానన్న బంగాల్ సీఎం, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ప్రకటనపై భాగస్వామ్య పక్షాల నుంచి మిశ్రమస్పందన వ్యక్తమవుతోంది. భాగస్వామ్య పక్షాలు కోరితే ఇండియా కూటమికి సారథ్యం వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఓ జాతీయ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మమతా బెనర్జీ పేర్కొనటంతో చర్చ మొదలైంది. ఇండియా కూటమిని తానే ఏర్పాటు చేశానన్న దీదీ దాన్ని సరిగ్గా నిర్వహించాల్సిన బాధ్యత సారథి స్థానంలో ఉన్న వారిపై ఉందన్నారు.కాంగ్రెస్ సరైన ప్రదర్శన చేయకపోతే తానేం చేయలేనంటూ హరియాణా, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలను దృష్టిలో ఉంచుకొని మమతా బెనర్జీ అన్నారు. బంగాల్ సీఎం వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. జాతీయస్థాయి బాధ్యతలకు సంబంధించి మమతాబెనర్జీ సామర్థ్యాన్ని ప్రశ్నించింది. బంగాల్‌లో వరుసగా 3సార్లు అధికారం చేపట్టినప్పటికీ దేశవ్యాప్తంగా టీఎంసీని విస్తరించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని గుర్తుచేసింది. బంగాల్‌ను దాటి పార్టీని విస్తరించలేని సీఎం జాతీయస్థాయి నాయకత్వ బాధ్యతలు చేపట్టి ఎలా రాణించగలరని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు. అయితే దీదీ ప్రకటనను కూటమిలోని కీలక పార్టీలైన సమాజ్‌వాదీ పార్టీ, శివసేన ఉద్ధవ్ వర్గాలు సమర్థించాయి. కూటమి బాధ్యతలు మమతకు అప్పగించాలనే విషయంలో తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించాయి. బంగాల్‌లో బీజేపీని ఆమె ఒంటరిగా, ఎంతో సమర్థంగా నిలువరిస్తున్నారని ఎస్?పీ నేతలు ప్రశంసించారు. కూటమిలో మమతాబెనర్జీ ప్రధాన భాగస్వామి కావాలని కోరుకుంటున్నట్లు శివసేన ఉద్ధవ్ వర్గం నేత సంజయ్ రౌత్ తెలిపారు. త్వరలోనే మిత్రపక్షాలతో కలిసి కోల్‌కతాకు వెళ్లి దీదీతో భేటీ కానున్నట్లు చెప్పారు. ఇండియా కూటమి సమావేశం జరిగినప్పుడు ఈ విషయాన్ని ప్రస్తావించనున్నట్లు రౌత్ తెలిపారు.బంగాల్‌లో బీజేపీ అధికారం చేపట్టకుండా చేయటంలో మమత బెనర్జీ విజయవంతం అయ్యారని ఆ పార్టీకి చెందిన నాయకురాలు ప్రియాంక చతుర్వేది ప్రశంసించారు. బిహార్ మాజీ సీఎం లాలూప్రసాద్ యాదవ్ కూటమికి నేతృత్వం వహించేందుకు సరైన నాయకుడవుతారని ఆర్?జేడీ అభిప్రాయపడింది. హరియాణా, మహారాష్ట్ర ఫలితాలపై కాంగ్రెస్ ఆత్మపరిశీలన చేసుకోవాలని సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా అన్నారు. ఇండియా కూటమి సారథ్యం వహిస్తున్న ఆ పార్టీ మిత్రపక్షాలకు సరైన ప్రాతినిథ్యం ఇవ్వలేదని దుయ్యబట్టారు.

## కాంగ్రెస్ పాలనపై అప్పుడే బోర్

**హైదరాబాద్,డిసెంబర్7(ప్రజాక్షేత్రం:**

కాంగ్రెస్ పాలనపై ప్రజలకు అప్పుడే బోర్ కొట్టిందని, మళ్లీ అధికారం కేసీఆర్‌కే దక్కుతుందని ఓ సర్వే ప్రతినిధి చెప్పినట్లు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నమ్మి నానబోస్తే షార్ట్ ఫిల్మ్ ప్రివ్యూ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఇవాళ నా వద్దకు ఓ సర్వే ప్రతినిధి వచ్చి.. ఈ ఏడాది పాలన గురించి విశ్లేషణాత్మకంగా చెప్పారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తే ఎలా ఉంటుందో చెప్పారు. ఆయన చెప్పిన మాట ఏంటంటే.. సహజంగా ఏ ప్రభుత్వం మీద అయినా మూడు, నాలుగేండ్ల తర్వాత కోపం వస్తది.. తెలంగాణ ప్రజలకు ఓపిక పట్టే గుణం ఉంది. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఏడాదిలోనే మనసు విరిగింది. కేసీఆర్ నాయకత్వంలో పోరాటాలు చేస్తున్నారో దీన్ని తప్పకుండా కొనసాగించండి.. అధికారం కేసీఆర్‌కు దక్కుతుందని చెప్పారని కేటీఆర్ తెలిపారు. గాంధీ భవన్ బోసిపోతోంది తెలంగాణ భవన్ నిత్యం కళకళలాడుతోంది. లగచర్ల గిరిజన ఆడబిడ్డలు అందరూ వచ్చి తమ కుటుంబ సభ్యులను జైలు నుంచి విడిపించాలని కోరారు. వారి విడుదల కోసం లీగల్ సెల్ బృందం కష్టపడి న్యాయ పోరాటం చేస్తున్నారు. గిరిజన రైతులను బయటకు తీసుకొస్తామని ధైర్యం చెప్పాను. ఈ ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు కూడా ఫిర్యాదులు చేశాం. ఇక మా బకాయిలు ఇప్పించాలని మాజీ సర్పంచ్‌లు అడిగారు. ఆశా వర్కర్లు మా గురించి అసెంబ్లీలో మాట్లాడాలని కోరుతున్నారు. ఈ ఒక్కరోజే అందరూ తెలంగాణ భవన్‌కు వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారని కేటీఆర్ తెలిపారు. సూటిగా, సుత్తి లేకుండా సామాన్యుడికి అర్థమయ్యే విధంగా నమ్మి నానబోస్తే షార్ట్ ఫిల్మ్‌లో స్పష్టంగా చెప్పారు. గుండెకు తట్టే విధంగా చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు రగిలిపోతున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలను లేవనెత్తుతాం. ప్రజల తరపున ప్రభుత్వంపై తప్పకుండా పోరాటం చేస్తాం. మనకు అధికారం మాత్రమే పోయింది.. పోరాట యావ, చేవ పోలేదు. ప్రజల్లో అభిమానం ఏ మాత్రం తగ్గలేదు.. పెరిగింది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## మరో 15 ఏళ్లు మాదే అధికారం

మెదటిపేజీ తరువాయి

చేశారు. ఈ ఐదేళ్ళు కాదు రానున్న 10 నుంచి 15 ఏళ్లు సుస్థిరంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని నమ్ముతున్నామని మనసులోని మాట బయటపెట్టారు. విప్‌లు, ఎమ్మెల్సీలు, నామినేట్ పోస్ట్ విషయంలో సామాజిక న్యాయాన్ని పాటించామని తెలిపారు. ఉద్యమం నుంచి ఉద్భవించిన తెలంగాణకి ప్రతిరూపంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామని వివరించారు. బతుకమ్మను తొలగించామని, దాన్ని వాళ్ళ పేటెంట్‌గా బీఆర్ఎస్ సీన్ చేసే ప్రయత్నం చేస్తోందన్నారు.వెలమ సామాజిక వర్గంపై షాద్ నగర్ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను వ్యక్తిగతంగా చూస్తున్నామని, పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. కులం గురించి మతం గురించి వేరొక వ్యక్తి గురించి మాట్లాడటం ఎట్టి పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ సమర్థించదన్నారు. ముఖ్యమంత్రితో ఈ విషయంపై చర్చించి షాద్‌నగర్ ఎమ్మెల్యేను వివరణ ఇవ్వమని కోరామని, ఇవాళ లేదా రేపు గానీ సమాధానం ఇస్తారన్నారు. మంత్రి కొండా సురేఖ గతంలో నాగార్జున ఫ్యామిలీపై చేసిన వ్యాఖ్యలు వివరణ ఇచ్చారని, ఇలాంటివి భవిష్యత్తులో జరగకుండా గట్టిగా చర్యలు తీసుకుంటామన్నారు. దాదాపు అన్ని హామీలు పూర్తి చేశామని, త్వరలో మరికొన్ని హామీలు త్వరలోనే నెరవేర్చబోతున్నా మన్నారు. ప్రచారంలో ముందుకు వెళ్లే విధంగా కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశామన్నారు. ఏడాది పాలన హ్యాపీగా ఉందన్నారు తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్.

## తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై వివాదం

మెదటిపేజీ తరువాయి

దెబ్బతింటాయని పిటిషనర్ పేర్కొన్నారు. ఈ పిల్ ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఈనెల 9న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారని తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసిన రోజు, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పుట్టినరోజు కావడంతో ఆ సందర్భాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని నిర్ణయించింది. అచ్చమైన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా మన తెలంగాణ తల్లి విగ్రహం ఉందని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. కాగా, రాష్ట్ర సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ పండుగను సూచించే పాత విగ్రహాన్ని మార్చి, కాంగ్రెస్ తల్లి విగ్రహం పెడుతున్నట్లుగా ఉందని బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. అచ్చమైన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉంది. అందులో మీరు ఈ లక్షణాలు గుర్తించాలి 1. తెలంగాణ ఆడబిడ్డల కట్టు, బొట్టు ఉట్టిపడేలా ప్రసన్న వదనంతో ఉండే నిండు రూపం. 2. చూడగానే తెలంగాణ తల్లి మన ఇంటి ఆడబిడ్డ అవతారం ఎత్తినట్లుగా కనిపించే ముఖం. 3. మెడలో బంగారు తీగ – ఎన్ని ఆభరణాలున్నా, తెలంగాణ ఆడబిడ్డలు మెడలో ఈ తీగను తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబంగా, ఎంతో ఇష్టంగా ధరిస్తారు. 4. కుడి చేతితో తెలంగాణ ప్రజలకు అభయహస్తం చూపుతూ, ఎడమ చేతిలో తెలంగాణలో పండించే ముఖ్యమైన పంటలను ధరించి, రాష్ట్రంలో వ్యవసాయానికి గల ప్రాముఖ్యతను చాటి చెబుతుంది. తెలంగాణ గ్రామీణ జీవన విధాన ప్రాముఖ్యతను, రాష్ట్ర ఆర్థిక ప్రగతికి మూల స్తంభమైన వ్యవసాయంలో ఆడబిడ్డల ప్రాముఖ్యతను చాటుతోంది 6. వస్త్రధారణలోని ఆకుపచ్చని రంగు పచ్చని పంటలను, ఎరుపు రంగు చాకలి ఐలమ్మలాంటి తెలంగాణ ధీర వనితల పోరాటానికి సంకేతం. 7. తెలంగాణ తల్లిని బిడ్డలందరూ తమ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నట్లుగా తెలిపే విగ్రహ పీఠం. 8. విగ్రహ పీఠంలో, తెలంగాణ తల్లికి దాస్య విముక్తి కల్పించిన తెలంగాణ బిడ్డల పోరాటాలకు ప్రతీకగా బిగిసిన పిడికిళ్లు. 9. రాష్ట్రంలోని సబ్బండ వర్గాలకు ప్రతిరూపంగా తెలంగాణ తల్లి విగ్రహం.

## తెలంగాణను మరోసారి భూప్రకంపనలు

మెదటిపేజీ తరువాయి

కరీంనగర్, సిద్దిపేట, నల్గొండ, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో ఏడు సెకండ్ల దాకా భూ ప్రకంపనలు వచ్చాయి. తెలంగా ణలో ని ములుగు జిల్లా మేడారంలో భూకంపం కేంద్రాన్ని గుర్తించా రు. భూకంపం కేంద్రానికి చుట్టూ 232 కిలోమీటర్ల పరిధిలో దాని ప్రభావం కనిపించినట్టు పేర్కొన్నారు. తెలంగాణతోపాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లో ప్రకంపనలు చోటు చేసుకున్నాయని తెలిపారు. ఇంతకుముందు 2018లో చివరి సారిగా తెలంగాణలో భూమి కంపించింది. కాగా 5 కన్నా అధి క తీవ్రతతో దక్షిణ భారతంలో భూమి కంపించడం 55 ఏండ్ల తరువాత అదే మొదటిసారి. భూకంపాలు సంభవించే ప్రాంతా లను, వాటి తీవ్రత దృష్ట్యా జోన్2, జోన్–3, జోన్–4, జోన్–5గా నాలుగు జోన్లుగా విభజించారు. జోన్–5 అత్యంత భూకం ప క్రియాశీల ప్రాంతం. అతితక్కువ తీవ్రత కలిగిన ప్రాంతం జోన్–2. ప్రస్తుతం తెలంగాణ అతి తక్కువ స్థాయి భూకంపాలు సంభవించే జోన్–2లో ఉంది. గోదావరి పరివాహక ప్రాంతం లో ఫాల్ట్ జోన్ ఉంది. ఇది భూకంపానికి కారణమవుతుంది. ఫాల్ట్ జోన్ అంటే భూమి అంతర్భాగంలో రెండు బ్లాకులు ఒక దానితో ఒకటి అకాస్మాత్తుగా జారిపోయే ప్రదేశం. ఒక్కోసారి అంతర్భాగంలో సర్దుబాటుల కారణంగా విడుదలయ్యే అపారమైన శక్తి భూకంపాలుగా వస్తుంది. గోదావరి బేసిన్‌లో పలు చోట్ల పగుళ్లు, లోపాటు ఉన్నట్లు భూకంప శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇదే ఈ ప్రాంతంలో భూకంపాలకు కారణమవుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష పాత్రను పోషించారా?

మెదటిపేజీ తరువాయి



చేస్తానంటే బీఆర్ఎస్ నాయకులు వద్దంటున్నారని, కానీ అనుభవం కలిగిన కేసీఆర్ ఈ అంశంపై తన వైఖరిని చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రక్షాళన వద్దంటే బొంద పెడతారని హెచ్చరించారు. బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్‌కు తాను ఒక్కటే మాట చెబుతున్నానని, మీరు మారాలని, ఆలోచన చేయాలని సూచించారు. ఆ దొంగల దోస్తీ చేస్తే... ఆ దొంగల మాటలు పట్టుకుంటే మీరు కూడా అలాగే తయారవుతారన్నారు. మీరు దొంగల బండి ఎక్కితే మీపై ఉన్న గౌరవం కూడా పోతుందన్నారు. ఏడాది పాలనలోనే తాము రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, ప్రధాని మోదీ కానీ, కేసీఆర్ కానీ అలా చేశారా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో నల్గొండ పాత్ర మరువలేనిదన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆత్మబలి దానం చేసుకున్న శ్రీకాంతచారి నల్గొండ జిల్లాకు చెందిన వాడేన న్నారు. నల్గొండలో అడుగుపెట్టినప్పుడు సాయుధ రైతాంగ పోరా టం గుర్తుకువస్తుందన్నారు. నల్గొండలో కృష్ణాజలాలు ప్రవహిస్తే ఫ్లోరైడ్ సమస్య తీరుతుందని ప్రజలు భావించారన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన ప్రాజెక్టులు కేసీఆర్ హయాంలో నిలిచిపోయాయని విమర్శించారు.ఉమ్మడి ఏపీ పాలనలో కంటే కేసీఆర్ పాలనలోనే నల్గొండకు ఎక్కువ అన్యాయం జరిగిందని మండిపడ్డారు. నల్గొండకు కృష్ణా జలాలు తీసుకొచ్చి నేలను సస్య శ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. వరి వేస్తే ఉరేసుకున్నట్లేనని కేసీఆర్ గతంలో అన్నారని, కానీ తాము మాత్రం మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇచ్చామన్నారు. మూడ్రోజుల్లోనే రైతులకు ధాన్యం డబ్బులు చెల్లిస్తున్నట్లు చెప్పారు. అత్యధిక ధాన్యాన్ని ఉత్పత్తి చేసి తెలంగాణ రికార్డ్ సృష్టించిందన్నారు. నల్గొండ జిల్లా భూముల్ని తడిపేందుకు కృష్ణమ్మ బిరబిరా తరలివచ్చే తరుణం ఆసన్నమైంది. 17 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత.. నార్కట్‌పల్లిలోని బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి సిద్ధమైంది. నల్గొండ జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో లక్ష ఎకరాలకు సాగునీరందించే ఈ ప్రాజెక్టని.. సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదాద్రి థర్మల్ స్టేషన్ లోని 800 మెగా వాట్ల యూనిట్ –2 ను ప్రారంభించి జాతికి అంకితం ఇచ్చారు. ఈ నేపథ్యంలో అక్కడి ఫోటో ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం రేవంత్ భట్టి విక్రమార్క, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఎంపీ రఘువీర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఉన్నతాధికా రులు పాల్గొన్నరు. నల్గొండ, నకిరేకల్, మునుగోడు, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని లక్ష ఎకరాలకు సాగు నీరందించడమే కాదు.. 107 గ్రామాలకు తాగునీరందించే ఈ ప్రాజెక్ట్‌కి.. ఇప్పటికే ట్రయల్ రన్ పూర్తయింది. 2 మోటార్ల ద్వారా రిజర్వాయర్‌లో 70 శాతం నీటిని నింపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్ట్‌ని ప్రారంభించడంతో పాటు రిజర్వాయర్ దగ్గర ప్రత్యేక పూజలు చేశారు.

అదేవిధంగా 500 కోట్ల వ్యయంతో కాలువ పనులు, మిగిలిన పెండింగ్ పనులు పూర్తి చేయనున్నట్లు.. ఇప్పటికే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. నల్గొండ శివారులోని పానగల్‌లో ఉన్న ఉదయసముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి.. 0.3 టీఎంసీల సామర్థ్యంతో ఉన్న బ్రాహ్మణవెల్లెం రిజర్వాయర్‌లో నీటిని నింపుతారు. పానగల్ నుంచి 7 కిలోమీటర్ల ఓపెన్ కాలువ, కట్టంగూరు మండలంలోని పిట్టంపల్లి దగ్గరున్న సొరంగ మార్గం నుంచి నీటిని తరలిస్తారు. బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్ట్ నుంచి కుడి, ఎడమ కాలువలు తవ్వి.. నల్గొండ, మునుగోడు, నకిరేకల్, తుంగతుర్తి నియోజకవర్గాల్లో.. లక్ష ఎకరాలకు సాగు నీరు అందిస్తారు. సుమారు 7 వందల కోట్ల అంచనా వ్యయంలో.. దాదాపు 484 కోట్లు ప్రాజెక్ట్ నిర్మాణానికి, మిగిలిన మొత్తాన్ని భూసేకరణకు కేటాయించారు.

## స్కూల్ బాత్‌రూంలో యాసిడ్?

**హైదరాబాద్,డిసెంబర్7(ప్రజాక్షేత్రం:**

హైదరాబాద్ నగరంలోని చింతల్‌లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల లో విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మూడో అంత స్తులో ఉన్న బాత్‌రూంలో కిందపడిన యాసిడ్ బాటిల్ ఘాటు వాసన రావడంతో విద్యార్థులు రక్తపు వాంతులు చేసుకున్నారు. తల్లిదండ్రులకు తెలియకుండా విద్యార్థులను స్కూల్ యాజ మాన్యం ఆసుపత్రికి తరలించి చికిత్స అందించింది. సకాలంలో స్పందించి వైద్యం అందించడంతో విద్యార్థులు ప్రాణాలతో బయ టపడ్డారు. ఈ విషయం విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియ డం తో పాఠశాల ముందు వారు ఆందోళనకు దిగారు. ఈ ఘటనతో హుటాహుటిన పాఠశాలలో ఉన్న విద్యార్థులను శ్రీ చైతన్య యాజ మాన్యం ఇంటికి పంపించింది. 40 నుంచి 50 మంది విద్యార్థు లు అస్వస్థతకు గురైనట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతానికి పల్స్ ఆసుపత్రిలో కొందరు విద్యార్థులు చికిత్స పొందుతున్నారు. మరి కొంద మంది విద్యార్థులను ప్రాణాధార ఆసుపత్రికి తీసుకెళ్లి చికి త్స అందిస్తున్నారు. పాఠశాల ముందు ఏబీవీపీ విద్యార్థి సంఘాల నేతలు ఆందోళనకు దిగారు.విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకా రం, కుత్బుల్లాపూర్‌లోని చింతల్ శ్రీ చైతన్య పాఠశాలలో చదువు తున్న విద్యార్థులు ఉదయం 10.30 గంటల ప్రాంతంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పాఠశాల భవనం మూడో అంతస్తులో 7,8 తరగతుల విద్యార్థులు తరగతి గదిలో చదువుకుంటున్నారు. అదే సమయంలో బాత్? రూం శుభ్రం చేసేందుకు వాడే యాసిడ్? బాటిల్?తో క్లాస్? రూమ్? గోడలు శుభ్రం చేయడంతో ఘాటైన వాసనలు చెలరేగి, శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారింది. దాదాపు 40 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఘాటైన వాసన తట్టుకోలేక కొందరు విద్యార్థులు రక్తంతో వాంతులు చేసుకున్నారు.తల్లిదండ్రులకు కనీస సమాచారం ఇవ్వకుండా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ఆసుపత్రికి తరలించారు. కొందరు తీవ్ర అస్వస్థతకు గురవ్వడంతో ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు, తమ పిల్లలకు ఇంత ఇబ్బంది కలుగుతున్నా, కనీసం సమాచారం ఇవ్వకపోగా జరిగిన విషయాన్ని దాచిపెట్టి ప్రిన్సిపల్? ఏం కాలేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల సమయం ముగియక ముందే పిల్లలను ఇంటికి పంపించడంతో కొందరు తల్లిదండ్రులు ఏం జరిగిందో తెలియక అయోమయంలోకి వెళ్లిపోయారు. సాయంత్రం వరకు కొందరు విద్యార్థులు చికిత్స తీసుకొని, ప్రాణాపాయం లేదని వైద్యులు తెలపడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

## నిబంధనల ప్రకారం కోడెల పంపిణీ

మెదటిపేజీ తరువాయి

సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటి మార్గదర్శకాలను రూపొందించినట్లు మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ మేరకు జీవో విడుదల చేసిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ఈ మార్గదర్శకాల ప్రకారం పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్, సంబంధిత మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ధ్రువీకరణ పత్రం వుంటేనే పంపిణీ చేస్తున్నట్లు మంత్రి సురేఖ గుర్తు చేశారు. ధ్రువీకరణ పత్రాలు నిబంధనలకు అనుగుణంగా వుంటేనే ఒక రైతుకు రెండు కోడెల చొప్పున మాత్రమే ఇస్తున్న విషయాన్ని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కోడెల సంరక్షణ కోసం గోశాలలో సిసి ఫ్లోరింగ్, సరిపడా షెడ్లు, తాగునీటి వసతి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు మంత్రి సురేఖ వివరించారు. మూగజీవాల పై తమ ప్రభుత్వానికున్న శ్రద్ధ అటువంటిది అన్నారు. ఎంతో నిబద్ధతతో గోశాలల నిర్వహణ, గోవుల సంరక్షణను చేపడుతున్న పరిస్థితుల్లో కోడెలను అక్రమంగా విక్రయించారని వచ్చిన వదంతులను మంత్రి కొండా సురేఖ కొట్టి పారేశారు. సాధారణంగా తన వద్దకు వచ్చే దరఖాస్తులను పరిశీలించాలని సంబంధింత అధికారులకు సూచిస్తుంటామని, కోడెల పంపిణీకి సంబంధించి వచ్చిన దరఖాస్తులను అదే విధంగా పంపించామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. దేవస్థానం అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే రైతులకు కోడెలను పంపిణీ చేసారని మంత్రి పునరుద్ఘాటించారు. ఇందులో ఎలాంటి అవకతవకలు, అక్రమాలు జరగలేదని మంత్రి కొండా సురేఖ తేల్చి చెప్పారు. వేములవాడ రాజరాజేశ్వర దేవస్థానంలోని ప్రతి కోడెకు శాశ్వతమైన ట్యాగ్ వుంటుందని, అటువంటి ట్యాగ్ లున్న కోడెలు ఎక్కడా పట్టుబడలేదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి నిజానిజాలను వెల్లడిస్తూ నిన్న వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఈవో స్పష్టతనిచ్చిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ప్రభుత్వం హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నదని అవాస్తవ ప్రచారం చేస్తూ, సమాజంలో అశాంతిని సృష్టించే అసాంఘిక శక్తులను వెలికితీసి, చట్టపరంగా చర్యలు చేపడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

మెదటిపేజీ తరువాయి

మహిళలకు ఇవ్వాలని నిర్దేశించుకున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పర్యాటక భవన్‌లో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో కలిసి భట్టి విక్రమార్క ప్రారంభించారు.సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలకు చెందిన ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు ఏర్పాటు చేసిన స్టాళ్లు పరిశీలించిన భట్టి.. అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. భవిష్యత్తులో అవి మధ్య, భారీ పరిశ్రమలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. గ్రామీణ మహిళల్లోనూ వ్యాపారదక్షత ఉంటుందని.. పర్యావరణానికి హాని కలగకుండా చేసే ఉత్పత్తులను ఆదరించాలని భట్టి కోరారు.

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
ఆదివారం 08 డిసెంబర్ 2024

# ప్లాస్టిక్ రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దండి

- సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు నిషేధంపై ప్రజలకు అవగాహన, ప్రతిజ్ఞ.
- ప్రముఖ ఫిలిం సెలబ్రిటీ, స్వచ్ఛ విశాఖ అంబాసిడర్ ఆర్.పి.పట్నాయక్.




**విశాఖపట్నం, డిసెంబర్-07(ప్రజాక్షేత్రం):**

ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చెందుతున్న విశాఖను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దాలని, 2025 జనవరి 1 వతేదీ నుండి విశాఖ నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధానికి సహకరిస్తూ, ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగిస్తామంటూ స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు రావాలని ప్రముఖ ఫిలిం సెలబ్రిటీ స్వచ్ఛ విశాఖ అంబాసిడర్ ఆర్.పి.పట్నాయక్ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం ఆయన జీవీఎంసీ ఆధ్వర్యంలో ఆర్కే బీచ్ వేదికగా మత్స్యదర్శిని సమీపంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఆర్.సోమన్నారాయణ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ ల తో కలిసి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధం పై అవగాహన మరియు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ ఫిలిం సెలబ్రిటీ, స్వచ్ఛ విశాఖ అంబాసిడర్ ఆర్.పి.పట్నాయక్ మాట్లాడుతూ విశాఖ ప్రకృతి ప్రసాదించిన పర్యావరణహితపరమైన పరిశుభ్రతతో కూడిన పచ్చని నగరమని, ఈ నగరాన్ని ప్లాస్టిక్ రహిత విశాఖ నగరంగా తీర్చిదిద్దుకునే బాధ్యత విశాఖ ప్రజలపై ఉందని అన్నారు. రోజురోజుకు కొండగుట్టల్లా పెరిగిపోతున్న ప్లాస్టిక్ వస్తువులు ప్రజల ఆరోగ్యానికి, మూగ, జల జీవాలకు హాని కలిగిస్తూ ఈ నగరాన్ని కలుషితం చేస్తూ విశాఖ నగర పర్యావరణాన్ని నాశనం చేస్తున్నాయన్నారు. ప్లాస్టిక్ వస్తువులు ప్రజలు వినియోగించుకునేలా ఆకర్షిస్తూ ప్రభావితం చేస్తూ అనారోగ్యానికి గురి చేస్తున్నాయన్నారు. ప్లాస్టిక్ వస్తువులు ప్రాణాంతకమని, విషాహారిగా మారి క్యాన్సర్ వ్యాధులు సంభవించే అవకాశం ఉందన్నారు. ప్లాస్టిక్ వస్తువులు ఉత్పత్తి లేని రోజుల్లో ప్రజల జీవన విధానాన్ని అందరూ ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. నగర పర్యావరణాన్ని, ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తూ, పచ్చదనంతో, ఆహ్లాదంగా, సుందరంగా విశాఖను తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో విశాఖ నగరంలో 2025 జనవరి 1 వ తేదీ నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు నిషేధం అమలు చేస్తూ జీవీఎంసీ చేపట్టిన బృహత్తర కార్యక్రమానికి నేను సైతం నిరంతరం ప్రజల ఆరోగ్యం కోసం, విశాఖ నగర పర్యావరణ పరిరక్షణ కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం కోసం మీతో మీతో కలిసి నడుస్తానని ఈరోజు మీ ముందుకు వచ్చానన్నారు. ప్రజలందరూ ప్లాస్టిక్ రహిత విశాఖే లక్ష్యంగా ఈ నగరాన్ని పర్యావరణహితంగా భావితరాలకు అందిద్దామన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి పలుకుతూ ప్లాస్టిక్కు ఈ నగరం నుంచి తరిమి కొడతామంటూ ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ప్రజలకు అహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలని దృఢ సంకల్పంతో సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను విశాఖ నుండి పారిద్రోలా కార్యక్రమాన్ని జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ కృషి చేస్తున్నారని అలాగే జీవీఎంసీ ప్లాస్టిక్ నిషేధం పై చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు అవగాహనతో ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగిస్తామంటూ నగర ప్రజలు శపథం చేస్తూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ నగరంలో ప్లాస్టిక్ వస్తువులు ఉత్పత్తి, సరఫరా ,విక్రయించిన, వినియోగించిన వారిని ప్రశ్నించి ఎదురు తిరగాలని, ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్లాస్టిక్ రహిత విశాఖ నగర పర్యావరణ పరిరక్షణ దిశగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు విడనాడుతానని అందరితో కలిసి "ప్రతిజ్ఞ "ను చేయించారు.తదుపరి ప్రజల కోరిక మేరకు "పట్టుదలతో చేస్తే సమరం తప్పకుండా మీదే విజయం కష్టపడితే రాదా ఫలితం సోదర" అంటూ ఒక గీతాన్ని ఆలాపించారు. అదే పట్టుదలతో ప్లాస్టిక్ పై సమరం చేస్తే ఫలితం రాదా అని అందరిని ఉత్తేజపరిచారు.అనంతరం ఆర్కే బీచ్ సముద్ర తీర ప్రాంతంలో జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు,ప్రజలతో కలిసి వ్యర్థాలను వెలికి తీసి, విశాఖ నగరాన్ని పరిశుభ్రంగా అందంగా తీర్చిదిద్దుకోవాలని అందరికీ స్ఫూర్తినిస్తూ ప్రజలకు పిలుపునిచ్చారు.అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఆర్. సోమనారాయణ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ జీవీఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు సింగల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను జనవరి 1, 2025 నుంచి నిషేధించడం జరుగుతుందని, అందుకు ప్రజలు, వినియోగదారులు, వ్యాపారస్తులు, ఉత్పత్తిదారులు సహకరించాలని, విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు, ప్లాస్టిక్ రహిత విశాఖ సాధన లక్ష్యంగా జీవీఎంసీ ప్లాస్టిక్ బదులుగా ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని విస్తృతంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తుందని తెలిపారు. అనంతరం ఆర్కే బీచ్ లో వ్యర్థాలను వెలికి తీసే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో 2,3,4 జోనల్ కమిషనర్లు ఎమ్.వి.డి ఫణిరామ్, కె.శివప్రసాద్, ఎమ్.మల్లయ్యనాయుడు,, సహాయ వైద్యాధికారులు డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ అప్పలనాయుడు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు శానిటరీ కార్యదర్శులు,జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్న

- తెలంగాణ రాష్ట్ర శాసనసభపతి ప్రసాద్ కుమార్




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 7 ( ప్రజాక్షేత్రం):**

శనివారంమధ్యాహ్నం హైదారాబాదులోని మినిస్టర్ కోటర్స్ లో మన తెలంగాణ రాష్ట్ర శ్యాసన సభాపతి ప్రసాద్ కుమార్ బంట్వారం మండల కేంద్రంలోని బంట్వారంగ్రామం అందు చర్చి నిర్మాణ పనుల కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తూ..మాట నిలబెట్టుకున్న మా నియోజకవర్గ ఎమ్మెల్యే మనసున్న మారాజుని చర్చి కమిటీ మెంబర్స్,పాస్టర్స్, సంఘస్తులు సంతోషం వ్యక్తం చేశారు. చర్చి నిర్మాణ కోసం ఎంతగానో కృషి చేస్తూ మా వెన్నంటున్న బంట్వారం మండల సీనియర్ నాయకులు నూర్ణంపల్లి. నర్సింలుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ చర్చి సభ్యులు సంతోష పడుతున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింలు. ఆయనతో పాటు ఏలీయా,వెంకటేశం, తోర్మామిడి గ్రామ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇసాక్ లకు ప్రోసైడింగ్ కాపీని అందించారు.

## మురుగు నీరు వస్తోంది.. తాగేదెలా..

**అశ్వారావుపేట డిసెంబర్ 7 (ప్రజాక్షేత్రం)**



మండలం కేంద్రంలోని వినాయకపురం శివాలయం ఎదురుగా ఉన్న కాలనీలో నల్లాలో బురద నీరు వస్తోందని స్థానికులు తెలిపారు. కొంత కాలంగా ఇదే పరిస్థితి ఉందని ఎలా తాగాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్నానం చేస్తే అలర్జీ వస్తోందని చెబుతున్నారు. అధికారులు సమస్యను త్వరగా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలి



**చంద్రుగొండ డిసెంబర్ 7 (ప్రజాక్షేత్రం):**

రవికంపాడు గ్రామ రైతు శ్రీను పండించిన మిర్చి తోట గుర్తుతెలియని వ్యక్తులు కలుపు మందు నీటిలో కలిపి విష ప్రయోగం జరిపిన విషయం తెలిసిందే.. ఈ కారణంగా సుమారు పది లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ నేపథ్యంలో నేడు మండల రైతు సంఘం నాయకులు బీఆర్ఎస్ శ్రేణులు బాధిత రైతును పరామర్శించారు. మాడిపోయిన మిర్చి తోటను సందర్శించారు. రైతుపై కక్షపూరితంగా వ్యవహరించిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని, బాధిత రైతుకి ప్రభుత్వం ఆదుకొని నష్ట పరిహారాన్ని ఇవ్వాలన్నారు.

## స్వయం సహాయక సంఘాలకు రెండు కోట్ల ముప్పైలక్షల విలువైన చెక్కును అందించిన ఎమ్మెల్యే జారె




**అన్నపురెడ్డిపల్లి డిసెంబర్ 7 (ప్రజాక్షేత్రం):**

ప్రజా విజయోత్సవాలలో భాగంగా అన్నపురెడ్డిపల్లి మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు పర్యటించి శ్రీ సాయి బాలాజీ మండల మహిళా సమైక్య స్వయం సహాయక సంఘాలకు మంజూరైన రెండు కోట్ల ముప్పై లక్షల విలువైన చెక్కులను అందించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందించారు.అనంతరం మండలంలోని శాంతినగర్ ఎర్రగుంట రాజాపురం గ్రామాలలో స్వయం సహాయక సంఘాలకు పది లక్షలతో మంజూరైన పలు యూనిట్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అధికారులు, కార్యకర్తలు డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు..






## క్లస్టర్ స్థాయి చీఫ్ మినిస్టర్ కప్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె



**అన్నపురెడ్డిపల్లి డిసెంబర్ 7 (ప్రజాక్షేత్రం):**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులపాటు నిర్వహించేటటువంటి సీఎం కప్ పోటీలు క్లస్టర్ స్థాయిలో అన్నపురెడ్డిపల్లి మర్రిగూడెం తొట్టిపంపు మూడు పంచాయతీలకు జరుగుతున్న ఆటల పోటీలను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపాధ్యాయులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## డ్వాక్రా మహిళలకు ఇందిరా మహిళా శక్తి యూనిట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట డిసెంబర్ 7 (ప్రజాక్షేత్రం):**

మండలంలో ప్రజా విజయోత్సవాలలో భాగంగా స్థానిక ఎమ్మెల్యేజారె ఆది నారాయణ గారు విస్తృతంగా పర్యటించి డ్వాక్రా మహిళలకు బ్యాంకు లింకేజీ ద్వారా ప్రభుత్వం మంజూరు చేసినటువంటి 37 లక్షలతో పట్వా రి గూడెం మల్కారం గుత్తావారి గూడెం దమ్మపేట మందలపల్లి అకినేపల్లి ప్రకాష్నగర్ కాలనీ వడ్లగూడెం గట్టుగూడెం నాచారం నాగుపల్లి గ్రామాలలో స్వయం సహాయక సంఘాలకు మంజూరైనటువంటి కిరాణా ఫ్యాన్సీ షాపులు చికెన్ సెంటర్లు పెరటికోళ్ల పెంపకం మసాలాలు పచ్చళ్ళ తయారీ కాంక్రీట్ మిల్లర్ మొబైల్ షాప్ టిఫిన్ సెంటర్ తదితర యూనిట్ లను ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసు కురావడం జరుగుతుందని ప్రభుత్వం నిర్దేశించినటువంటి రుణాలను సక్రమంగా వినియోగించుకుని మహిళలు ఆర్థికంగా బలోపేతం అవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్య ప్రసాద్ గారు, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్ గారు, అధికారులు, జిల్లా దిశాకమిటీ సభ్యురాలు సొంగ ఏసుమణి గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు

# KCR క్రికెట్ ట్రోఫీ టోర్నమెంట్

- కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య ప్రారంభించారు



**సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 7 (ప్రజాక్షేత్రం)**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐలాపూర్ క్రికెట్ మైదానంలో ఐలాపూర్ మాణిక్యం గారి ఆధ్వర్యంలో



ఏర్పాటుచేసిన KCR క్రికెట్ ట్రోఫీ టోర్నమెంటును ఉదయం పటాన్చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ప్రారంభించడం ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కాసేపు క్రికెట్ ఆడి జట్టు సభ్యులలో ఉత్సాహాన్ని ఆనందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాణిక్ ప్రభు హై స్కూల్ చట్టాలపై అవగాహన సదస్సు

- సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ



**సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 7 (ప్రజాక్షేత్రం)**

సంగారెడ్డి జిల్లాజహీరాబాద్ నియోజకవర్గం లోని జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ వారి ఆధ్వర్యంలో స్థానిక మాణిక్ ప్రభు హై స్కూల్ చట్టాలపై అవగాహన సదస్సు ను సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ నిర్వహించి విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ఎంతయినా అవసరమని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురుకాకుండా ఉండడానికి, ఒకవేళ సమస్యలువస్తే వాటిని అధిగమించడానికి చట్టాలు తొడ్పాడుతాయని సూచించారు. కార్యక్రమంలో పోక్సో చట్టం, సమాచార హక్కు చట్టం, మోటారు వాహనాల చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనైల్ జస్టిస్




యాక్ట్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసారు. విద్యార్థులందరూ చక్కగా చదువుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించి, చట్టాలను గౌరవిస్తూ, అవసరమైతే తోటివారికి తెలియజేప్పుతూ సమాజానికి ఆదర్శవంతంగా ఉండాలని సూచించారు. మీ చుట్టు బాల్య వివాహ బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే స్థానిక తహసీల్దార్ లేదా స్థానిక పోలీస్ అధికారికి లేదా మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో గాని లేదా 1098 కి ఫోన్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్ ప్యానెల్ అడ్వకేట్ రుద్రయ్య స్వామి రాఘవేందర్ నాయక్ , లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు, కరెస్పాండంట్ ఎం. వెంకటయ్య, ప్రిన్సిపాల్ ఎం. మధుసూదన్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ MLA మెచ్చా నాగేశ్వరరావు

**దమ్మపేట డిసెంబర్ 7 (ప్రజాక్షేత్రం):**

అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గారు ఈరోజు అశ్వారావు పేట (నియోజకవర్గం), దమ్మపేట(మండలం), మందలపల్లి (గ్రామం )లో జరుగుతున్న పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు.ముందుగా మత్తే సతీష్ గారి వివాహ వేడుకలో పాల్గొన్నారు అనంతరం వనమా శ్రీనివాస్ రావు గారి కుమారుడి వివాహ వేడుకలో పాల్గొన్నారు అనంతరం ప్రసాద్ వారి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



## డాక్టర్ కందుల ఆధ్వర్యంలో రిక్షా కార్మికులకు యూనిఫామ్‌ల పంపిణీ



**విశాఖ, దక్షిణం, డిసెంబర్ 7(ప్రజాక్షేత్రం):**

విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు,32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో శనివారం ఉదయం 150 మంది రిక్షా కార్మికులకు యూనిఫామ్ లుఅందజేశారు.అల్లిపురం డాక్టర్ కందుల నాగరాజు కార్యాలయంలో జరిగినకార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదగా ఈ యూని ఫామ్ లుఅందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ డాక్టర్ కందుల నాగరాజు నిర్విరామంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా నేడు రిక్షా కార్మికులకు యూని ఫామ్ లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. వార్డులోనే కాకుండా ఈ నియోజకవర్గంలో కూడా ఆయన సేవలు అందజేస్తున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలకు నేడు మంచి పాలన అందుతుందని అన్నారు.ఈ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని చెప్పారు.జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో తాము ప్రజల్లోకి వెళ్తూ వారి సమస్యల సాధన కోసం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూరిక్షా కార్మికులు తమ రక్తాన్ని చెమట రూపంలో చిందించి తమ కుటుంబాలను నెట్టుకొస్తున్నారని అన్నారు. వీరిని అన్ని విధాలుగా ప్రభుత్వమే ఆదు కోవ లిసిన అవసరం ఉందన్నారు.వీరు పడే కష్టానికి త్వరగా వీరికి వృద్ధాప్యం వచ్చేస్తుందని ఏభై ఏళ్ళు దాటినప్రతి రిక్షా కార్మికుడికి ప్రభుత్వం పింఛన్ సదుపాయం కల్పించాలని కోరారు.అలాగే గత నాలుగు దశాబ్దాల నుంచి కె.ఎన్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్విరామంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు.ఒక ప్రజా ప్రతినిధిగానే కాకుండా వ్యక్తిగతంగా కూడా తాను ఎంతోమందికి సహాయం చేస్తున్నట్లు వెల్లడించారు.రాజకీయ, కుల మతాలకు అతీతంగా తాను చేపడుతున్న సేవా కార్యక్రమాలకు ప్రజల నుంచి కూడా విశేష స్పందన వస్తుందని అన్నారు.మచ్చ రాజు, సీపీఐ బుజ్జి, కుమారి,కందుల రాజేశేఖర్,కె.అప్పారావు,ఎల్లపు ఆధిబాబు, రాజశేఖర్, శ్రీదేవి,భారతి, కోదండమ్మ, సునీత, జానకి,విజయ, కందుల కేదార్ నాథ్,కందుల బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నాడు నీటి వసతి నేడు ఫర్నిచర్

- విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు తమవంతు సహకారం :- లక్క అనిల్ కుమార్



**డిసెంబర్ 7 సిరివెళ్ల ప్రజాక్షేత్రం న్యూస్**

శిరివెళ్ల (కామినేని పల్లె)మండల పరిధిలోని కామినేని పల్లి గ్రామంలో గల ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి మండల ప్రజా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశం అత్యంత వైభవంగా నిర్వహించారు.విద్యాభ్యాసంలో విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన నైపుణ్యతను ఆధారంగా చేసుకుని ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఉప సర్పంచ్ లక్క అనిల్ కుమార్ మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలకు నాడు నీటి వసతి కల్పించేందుకు పాఠశాలలో బోరింగ్ వేయడం జరిగిందన్నారు నేడు ఆరు కుర్చీలు ఉచితంగా అందజేసి సేవా భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా లక్క అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్చుకొని ప్రయోజకులను చేసిన సరస్వతి నిలయాన్ని ఎప్పటికీ మరచిపోకూడదని పాఠశాలలో అన్ని వసతులు సక్రమంగా ఉంటే విద్యాభ్యాసం ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆరు కుర్చీలు అందించి సేవా భావాన్ని చాటుకున్న మాజీ ఉపసర్పంచ్ బ్రదర్ లక్క అనిల్ కుమార్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ శిరిగిరి రాంభూపాల్ రెడ్డి, శివరాం రెడ్డి, రాజారెడ్డి, పవన్ వెంక రెడ్డి, చిన్న అమర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ లక్క అనిల్ కుమార్ మరియు స్కూల్ చైర్మన్, బుంగ శేఖర్, డీలర్ చలం లక్క ఆనందరావు, బుంగ ఓబులేష్ , మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారుఇంటింటికి తిరిగి ఇది మంచి ప్రభుత్వమని ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు.

# ఘనంగా కండే రాయుడి మల్లయ్య కళ్యాణోత్సవం

**నిజామాబాద్ డిసెంబర్:07(ప్రజాక్షేత్రం):**

ఆలూర్ మండల కేంద్రంలో ఉన్న శ్రీ కండేరాయుడు మల్లయ్య కళ్యాణం శనివారం అంగరంగ వైభవంగా జరిపారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ ఆలూర్ లో ఉన్న మల్లయ్య గుడి నుండి గ్రామ చివరలో పచ్చని పొలాల మధ్య ఉన్న మోత్కుల దేవున్ని శావతో ఎదుర్కొని వచ్చి మల్లయ్య దేవస్థానం నందు కళ్యాణం జరుపుతారు.పట్నం వేసి మల్లన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కళ్యాణం జరిపి అక్షింతలు ప్రతి ఒక్కరూ వేసి ఊరు పాడిపంట ఊరు క్షేమంగా ఉండాలని కోరుకుంటారు.





అలాగే కోరిన కోరికలు తీర్చే దేవుడు ఆలూరు కండేరాయుడు మల్లయ్య దేవుడు ఇక్కడ భక్తులు వారు కోరిన కోరికలు నెరవేరాలని అందుకే భక్తులు అధిక సంఖ్యలో మల్లయ్య కళ్యాణంకు అలాగే జాతరకు కూడా అధిక సంఖ్యలో వస్తారని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బార్ల ముత్యం రెడ్డి,ఉపాధ్యక్షులు తిర్మాన్ పల్లి నవనీత్,క్యాషియర్ కేశ్ పల్లి గంగారెడ్డి,కామని సుమన్,ప్రధాన కార్యదర్శి గంధం రాములు,జాన్,సభ్యులు కల్లెం మల్లేష్,రాజేందర్,భాస్కర్,గంగారెడ్డి,అశోక్,రఘుపతి అలాగే భక్తులు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం చేయరాదు..


- ప్రజలకు అందుబాటులో ఉండాలి
- రికార్డుల నిర్వహణ సక్రమంగా చేయాలి
- తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్
- బషీరాబాద్‌లో తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల సందర్శన
- జెడ్పీహెచ్ఎస్, వసతిగహాల్లో తనిఖీలు



**వికారాబాద్ జిల్లా, ప్రతినిధి డిసెంబర్ 7 ( ప్రజాక్షేత్రం) :**

అధికారులు తమ విధుల్లో నిర్లక్ష్యం చేయరాదని తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్ అన్నారు. శనివారం బషీరాబాద్ మండలంలోని తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాల యంతో పాటు జెడ్పీహెచ్ఎస్, వసతి గహాలను తనిఖీ చేశారు. తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. ధరణి రికార్డులను పరిశీలిం చారు. భూ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించా రు. ప్రజలు సమస్యలు ఉంటే పరిష్కారానికి చర్యలు తీసుకోవాల ని సూచించారు.అదేవిధంగా జెడ్పీహెచ్ఎస్ స్కూల్‌ను సందర్శిం చి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో బోధనా, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు వసతి గృహాల్లో భోజనంను పరిశీలించారు. విద్యార్థులకు మెను ప్రకారం భోజ నం వడ్డిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. మరోవైపు తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్‌ను కోర్విచేడ్ గని గ్రామ మాజీ సర్పంచ్ హన్మంతు కలిసి గ్రామంలో ఓటర్లు వేరే గ్రామంలోకి వెళ్లడం వల్ల నిధులు రావడం లేదని తెలిపారు. దీనిపై దృష్టి సారించి పరిష్కరించేలా చూస్తామని సబ్ కలెక్టర్ హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారి మాణిక్ రావు, తహసీల్దార్ వెంకటేష్, ఎంపీడవిధుల్లో నిర్లక్ష్యం చేయరాదు

## లబ్యాంబో క్లష్టర్ పరిశీలించిన జిల్లా పరిశ్రామల శాఖ జనరల్ మేనేజర్



**చంద్రుగొండ డిసెంబర్ 7 (ప్రజాక్షేత్రం):**

మండలం కేంద్రంలోని బెండాలపాడు గ్రామంలో ఆదివాసీ గిరిజనుల బ్యాంబో క్లష్టర్ను జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తిరుపతయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా బ్యాంబో క్లష్టర్లో జరుగుతున్న పనులను అడిగి తెలుసు కున్నా రు. వ్యాపార విస్తరణపై సభ్యులకు శిక్షణ ఇప్పించాలని, అదేవిధంగా బ్యాంబో క్లష్టర్లో ఉన్న వెదురు ఉత్పత్తిదారులు ప్రతి ఒక్కరూ మార్కెటింగ్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు దిశ కమిటీ చైర్మన్ బుర్ర సురేష్ గారు కృష్ణయ్య గారు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ప్రజాయాత్ర ర్యాలీ



**అశ్వారావుపేట డిసెంబర్ 7 (ప్రజాక్షేత్రం):**

బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాయాత్ర ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ 6 హామీలు ఇచ్చి 66 మోసాలు చేసిందని, ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చని రేవంత్ సర్కార్ ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ఏడాది పాలనలో ప్రజలకు ఏమి చేశారని విజయోత్సవాలు చేసుకుంటున్నారని నేతలు మండిపడ్డారు. కాంగ్రెస్ అభయహస్తం కాదు బస్మాసుర హస్తమని ధ్వజ మెత్తా రు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్త తదితరులు పాల్గొన్నారు

# జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్‌కి చిరుసత్కారం

**విశాఖపట్నం, డిసెంబర్ 7 (ప్రజాక్షేత్రం):**

పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 63వ వార్డ్ ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం జరిగింది. రాష్ట్రంలో ఉన్న ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ప్రతి ష్టాత్మ కంగా ఈ కార్యక్రమం శనివారం నిర్వహించింది. జయేంద్ర కాలనీ కాకరలోవ తదితర గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశా లలో దిగ్విజయంగా ఈ కార్యక్రమం పూర్తి చేశారు. కార్య క్రమా నికి ముఖ్యఅతిథిగా జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ కార్పొరేటర్ గల్లా చిన్నా పాల్గొన్నారు. వార్డు లో అభివృద్ధి పథం లో తన మార్కు పాలనతో జన రంజక పాలన అందించడంలో సొంత నిధులు కూడా ఏర్పాటు చేసి కార్యక్రమాలు చేయడంతో సమావేశానికి హాజరైన తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ఆయనకు పుష్పగుచ్ఛిమిర్చి సాల్వతో సత్కరించారు. అనంతరం స్టాండింగ్ కమిటీ మెంబర్ గల్లా చిన్నా మాట్లాడుతూ నియో జకవర్గ ఎమ్మెల్యే గణబాబు ఆదేశాల మేరకు వార్డులో మౌలిక వసతులు అభివృద్ధి పరచడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఇప్పటికే కౌన్సిల్లో వార్డు సమస్యలపై ప్రస్తా వించడం జరిగిందని రిటైనింగ్ వాల్స్ మరియు శిథిలమైపోతున్న మెట్ల మార్గాలను అభివృద్ధి పరిచేందుకు టెండర్లు వేయడం జరిగిందని అతి త్వరలో వార్డుని మోడరన్ వార్డ్ గా అభివృద్ధి పరిచేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆయన అన్నారు. మరియు ఈ సమావేశం ద్వారా విద్యార్థులు చదువు



లను తల్లిదండ్రులకు తెలియపరచేందుకే కాకుండా ప్రతి తల్లి దండ్రులతో ఉపాధ్యాయులు కూడా ఇంట్రాక్టివ్ అవ్వడానికి విద్యార్థులు భవిష్యత్తుకు కావలసిన కార్యచరణను తల్లిదండ్రుల నుంచి కూడా తమ విలువైన సలహాలను స్వీకరించేందుకు దోహ దపడుతుందని ఆయన అన్నారు. మంత్రివర్యులు లోకేష్ ఆదేశా ల మేరకు రాష్ట్రంలో ప్రతి పాఠశాలలో మౌలిక వసతులు అభి వృద్ధి పరచాలంటే ముందు తల్లిదండ్రుల నుంచి విజ్ఞప్తులు మరి యు విద్యార్థుల నైపుణ్యత స్థాయి ఏ స్థాయిలో ఉందో తెలుసు కునేందుకు ఈ కార్యక్రమం బాసటగా ఉంటుందని ఆయన అన్నారు. కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులకు మధ్యాహ్నం భోజన సదుపాయాలు ఏర్పాటు చేసి పాఠశాలలో లోటుపాట్లను అడిగి తెలుసుకున్నామని స్టాండింగ్ కమిటీ మెంబర్ గల్లా చిన్న తెలియజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు వార్డు నాయకులు, బోండా కృష్ణ, ధర్మ, కనకరాజు, చాందా, తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి



**అన్నపురెడ్డిపల్లి డిసెంబర్ 7 (ప్రజాక్షేత్రం):**

మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను గుంపెన పిఎసిఎస్ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు పరిశీలించారు. రైతులందరు ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని సూచించారు. ధాన్యం తగిన తేమశాతం వచ్చేలా దాన్యము ఆరబెట్టాలని అన్నారు. తద్వారా ప్రభుత్వం వారిచ్చే క్వింటాకు 500 రూపాయలు బోనస్ ను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

- ముఖ్యఅతిథిగా మాజీసర్పంచ్ శకుంతలమ్మ

**డిసెంబర్ 7 సిరివెళ్ల ప్రజాక్షేత్రం న్యూస్**

సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో ప్రాథమిక పాఠశాల లో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పం ద్వారా వచ్చిన ఆదేశంతో రాజకీయాలకు అతీతంగా పాఠశాలల బలోపేతం, విద్యార్థి వికాసం, విద్యారంగా సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్రం లోని ప్రభుత్వ పాఠశాలలు ఒకేరోజు ఆత్మీయ సమ్మేళనం నిర్వహిం చడం సంతోషంగా ఉందని మాజీసర్పంచ్ శకుంతలమ్మ తెలిపారు పాఠశాల అభివృద్ధి, విద్యార్థిని, విద్యార్థుల కు మెరుగైన వసతులు కల్ప న, నాణ్యమైన విద్యను అందించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయు లు సమావేశం నిర్వహించారు. పాఠశాలకు మౌలిక వసతులు కల్పి స్తామని మారుమూల గ్రామమైన విద్యార్థిని, విద్యార్థులకు మెరుగైన విద్యను, క్రీడలను అందించి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయా లని ,అత్యుత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని, విద్యార్థుల భవిష్యత్తు గురువులపైనే ఉందని మాజీ సర్పంచ్ శకుంతలమ్మ అన్నారు. విద్యా ర్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కరచర ధనులతో సంతోషం వ్యక్తపరిచారు. మరింత బాధ్యతగా విద్యార్థులకు చదువు పట్ల మక్కువ ఏర్పడు లాగున అర్థమయ్యే విధంగా చదువు, చక్కటి రాతతో విద్యార్థు లను విద్యావంతులను చేస్తామని ఉపాధ్యాయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపాల్, ఉపాధ్యాయులు మల్లీ శ్వర్ రెడ్డి, M· శివ శంకర్, సలోని, మాలిక బాయి టీచర్లు, చైర్మన్ %B%. జ్యోతి ,వైస్ చైర్మన్ R. హుసేని, విద్యార్థుల తల్లి దండ్రు లు



పాల్గొన్నారు.తధానం తరం విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు ఆట ల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శేష ఓబుల్ రెడ్డి, బూసి రెడ్డి, రాంపుల్లయ్య విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు మరియు సచివాల సిబ్బంది పాల్గొన్నారు

# అయ్యప్పకు మహా వైభవ పడిపూజ





**మొయినాబాద్ డిసెంబర్ 7 (ప్రజా క్షేత్రం)**

మండలంలోని యేన్కేపల్లి అనుబంధ గ్రామం అయిన జీవన్ గూడ గ్రామం లో అయ్యప్ప స్వామి పడిపూజ యేలగని రమేష్ గౌడ్ గురు స్వామి, శ్రీశైలం యాదవ్ గురు స్వామి ఆద్వర్యంలో మహ పడిపూజ ఘనంగ జరిగింది నిర్వాహకులు కుమ్మరి రాము బిఆర్ఎస్ సీనియర్ నాయకులు (మాజీ సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్) ఎంతో భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామినీ ప్రతి ఏటా తన తమ్ముడు కుమ్మరి శ్యామ్ అయ్యప్ప మాల ధారణ వేసిన సందర్భంగా తమ సొంత నివాసంలో మహ పడిపూజ నిర్వహించారు. అయ్యప్ప స్వాముల భక్తీ పాటలతో వచ్చిన భక్తులందరినీ మైమరపించరు అయ్యప్ప స్వామి క్షేత్రం శబరిమల సన్నిధానంలో ఉండే 18 మెట్లకు విశేష ప్రాధాన్యత ఉంది. దుష్ట శక్తులను సంహరించడానికి అయ్యప్పస్వామి ఉపయోగించిన 18 ఆయుధాలుగా వీటిని పేర్కొంటారు. స్వామి సన్నిధానంలో విగ్రహరూపం దాల్చకముందు ఆ ఆయుధాలను ఒక్కో మెట్టు వద్ద ఉంచారని అంటారు. స్వామి ఆలయానికి చేరుకోవాలంటే 18 కొండలను కూడా దాటాలి. ఆ 18 కొండలను ఈ 18 మెట్లు సూచిస్తాయని కొందరంటారు. 18 మెట్లు 18 పురాణాలను సూచిస్తాయని, రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదాల్లో 18 అధ్యాయాలు ఉన్నాయి. భగవద్గీతలోనూ 18 అధ్యాయాలు ఉన్నాయి. ఇలా 18 సంఖ్యకు.అయ్యప్ప సన్నిధిలోని 18 మెట్లకు సంబంధం ఉందని పురాణాలు చెబుతున్నాయి. ఈ 18 మెట్లను ఎవరైతే దాటుకుంటూ వెళ్తారో వారికి 'పుణ్యదర్శనం' లభిస్తుంది.

## సెల్ ఫోన్ రికవరీ.. బాధితుడికి అందజేత




**మాక్లూర్ డిసెంబర్ 7 (ప్రజాక్షేత్రం )**

పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను మాక్లూర్ పోలీసులు కనిపెట్టి శనివారం సట్లాపూర్ తాండాకు చెందిన బాధితుడు భగవత్ రవీందర్ కు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ రాజశేఖర్ మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతికతను వినియోగించి పోగొట్టుకున్న ఫోన్లను గుర్తించవచ్చు అని, దీనివల్ల వ్యక్తిగత సమాచార భద్రత కూడా ఉంటుందన్నారు. మన వివరాలు నమోదు చేసి లాక్ చేయవచ్చని, మొబైల్ దొరికిన తర్వాత అన్ లాక్ చేసుకునే సౌలభ్యం కూడా ఉంటుందని అన్నారు. ఇప్పటి వరకు మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చాలా మంది ఫోన్లను గుర్తించి అప్పగించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ.. పోగొట్టుకున్న తన సెల్ ఫోన్ ను కనిపెట్టి పోలీసులు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్థానిక ఎస్. ఐ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్ జిటియు శంకర్‌పల్లి మండల నూతన కార్యవర్గం



**శంకర్ పల్లి డిసెంబర్ 07 (ప్రజాక్షేత్రం):**

ఎస్ జిటియు శంకర్‌పల్లి మండల నూతన కార్యవర్గం శనివారం జిల్లా కన్వీనర్ గణేష్, కో కన్వీనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు అయ్యింది. గౌరవ అధ్యక్షులుగా ఆలంఖాన్ గూడ గ్రామానికి చెందిన మొగులయ్య, అధ్యక్షులుగా చందిప్ప గౌండ్ల శ్రీరాములు గౌడ్, వైస్ ప్రెసిడెంట్ లుగా ప్రొద్దుటూరు శ్రీనివాస్, కొండకల్ తాండ రవికాంత్ రెడ్డి, వైస్ మహిళా అధ్యక్షురాలిగా గాజులగూడ విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా కొండకల్ తండా బాలరాజ్, అదనపు ప్రధాన కార్యదర్శిగా గణేష్ నగర్ వెంకటేశ్వరరావు, కోశాధికారిగా చందిప్ప నర్సింహులు, సలహాదారులుగా కొత్తపల్లి హరికుమార్, ప్రొద్దుటూరు సుధాకర్ రెడ్డి, కార్యదర్శులుగా మహారాజ్ పేట్ రియాజుద్దీన్, ఎల్వర్తి మహేందర్, మాసాని గూడ శ్వేత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# అటెండర్ టూ గెజిటెడ్ లెక్చరర్..

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 7( ప్రజాక్షేత్రం):**



మర్పల్లి మండలం కల్కోడా గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఇటీవల ప్రకటించిన ఫలితాలలో తెలుగు లెక్చరర్‌గా ఎంపికయ్యారు. డైట్ ఎంట్రెన్స్ కు డబ్బు లేక అదే ఇన్స్టిట్యూట్ అటెండర్ గా పనిచేస్తూ కోచింగ్ తీసుకున్నారు. జూనియర్ లెక్చరర్‌గా ప్రిపేర్ అయి తెలుగు లెక్చరర్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన గురువులు ప్రదీప్, ఆసిఫ్, నర్సింలు,రఘు, గ్రామస్తులు మరియు తదితరులు అభినందించారు.

# ప్రతి పథకం పేదవారికి చేరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**శేరిలింగంపల్లి డిసెంబర్ 07 (ప్రజాక్షేత్రం):**

మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఆ పార్టీ దివంగత నాయకులు సురేష్ నాయక్ సోదరుడు నగేష్ నాయక్ కు డివిజన్ అధ్యక్షుడిగా నియమిస్తూ ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా మధుసూదన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఎంబీసీ చైర్మన్ జరిపేటి జయపాల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో అత్యంత కీలకమైన మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని ఆయన కోరారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన సురేష్ నాయక్ మన మధ్య లేకపోవడం దురదృష్టకరమని సురేష్ నాయక్ కు ఏ మాత్రం తగ్గకుండా ఆయన సోదరుడు నగేష్ నాయక్ కూడా కాంగ్రెస్ పార్టీకి పూర్వం తీసుకొచ్చేలా కృషి చేస్తారని, ఆయనకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని జైపాల్ తెలిపారు.అనంతరం నగేష్ నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి తమ కుటుంబం గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కృషి కోసం పనిచేస్తుందని తెలిపారు. తన సోదరుడు సురేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ తన ఊపిరిగా తన శ్వాసగా రెండు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారని గుర్తు చేశారు. ఒకానొక దశలో కాంగ్రెస్ పార్టీ అస్తిత్వం కోల్పోయే ప్రమాదంలో ఉన్న సమయంలోను తమ సోదరుడు, కుటుంబం కాంగ్రెస్ పార్టీ వెన్నంటే ఉండి నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎలాంటి కార్యక్రమాలకు పిలుపునిచ్చిన దాన్ని తూచా తప్పకుండా అమలు చేసి కొనసాగించమన్నారు. డివిజన్ అధ్యక్ష బాధ్యతలను తనకు అప్పగించిన పార్టీ అధిష్టానానికి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా మధుసూదన్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ నియమకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు




జెరిపేటి జైపాల్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# సమాజ శ్రేయస్సుకు మాదకద్రవ్యాల నియంత్రణ ప్రజల బాధ్యత ఎంతో ముఖ్యం

## - నియోజకవర్గం ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి డిసెంబర్ 07 (ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన విజయోత్సవ వేడుకల్లో భాగంగా మాదక ద్రవ్యాల నియంత్రణ, దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాన్ని శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాపాలన విజయోత్సవ సంబరాల నియోజకవర్గ కోర్డినేటర్ మాజీ ఎమెల్సీ .కపిలవాయి దిలీప్ కుమార్,టిఎస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె సతీష్, ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్. జెరిపేటి జైపాల్, మియాపూర్ సీఐ క్రాంతికుమార్, సైకాలజిస్ట్ దివ్య గుప్తా హఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ ఇతర పోలీస సిబ్బంది తదితరులు పాల్గొన్నారు షీ టీమ్స్ సీఐ సునీత మాట్లాడుతూ యువత ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసే మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా రూపుమాపేందుకు ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. చైర్మన్లు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గంజాయి, డ్రగ్స్, అక్రమ మద్యం, సారా అమ్మకాలు, రవాణాపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని, ప్రత్యేక నిఘా పెట్టిందని మాదకద్రవ్యాల నియంత్రణకు ఉద్యమంలా ప్రతిఒక్కరూ కదిలిరావాలన్నారు. పోలీస్‌శాఖ అధికారులు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు తీసుకుంటుందన్నారు. మాదకద్రవ్యాల సరఫరా, వినియోగించే వారి సమాచారాన్ని తెలియచేసే వారికి రివార్డులు ప్రకటిస్తామన్నారు. నియోకవర్గంలో ఆకస్మిక తనిఖీలు చేసి, మాదకద్రవ్యాల వినియోగానికి తావులేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు/నాయకులు కాలేజ్ విద్యార్థులు, స్కూల్ విద్యార్థులు, విద్యార్థినులు, మహిళలు, వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాక్షేత్రం వార్తకు స్పందన

**భీంగల్ డిసెంబర్ : 7 (ప్రజాక్షేత్రం) :**

భీంగల్ పట్టణంలోని అంగడి బజార్‌లో బాలయ్య కిరాణం పక్కన,శ్రీలింబాద్రి లక్ష్మీనృసింహా స్వామి గ్రామాల యానికి దారిలో, నందిగల్లికి వెళ్లే రోడ్డులో చాలా రోజుల నుండి మురికి కాలువ కల్వర్టు విరిగి పెద్దగుంత ఏర్పడింది .నవంబర్ 28వ తారీఖున ప్రజాక్షేత్రం పత్రికలో వచ్చిన రోడ్డుపై గుంత - తీర్చండి చింత అనే వార్తకు మున్సిపల్ అధికారులు స్పందించారు .ఈ గుంత వల్ల పెద్ద ప్రమాదాలు జరగకముందే మున్సిపల్ అధికారులు స్పందించిమరమ్మత్తు చేస్తున్నారు. ప్రజాక్షేత్రం పత్రికలో వచ్చిన వార్తకు మున్సిపల్ అధికారులు స్పందించినందుకు కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు.





రోడ్డుపై గుంత - తీర్చండి చి

భీంగల్ నవంబర్ :28 (ప్రజాక్షేత్రం) :

ఆ రోడ్డు దాటాలంటే వేచి ఉండాల్సిందే... ఇక రోడ్డుపై వెళ్లాలంటే క్కర్లేదు...మరి ఇరుకు రోడ్డులో పెద్ద గుంత ఏర్పడితే ఇక అంతే లు... అదేంటో చదువుతే మీకే తెలుస్తుంది... భీంగల్ పట్టణంలోని బజార్‌లో బాలయ్య కిరాణం పక్కన,శ్రీ లింబాద్రి లక్ష్మీనృసింహా గ్రామాలయానికి దారి, నందిగల్లి కి వెళ్లే రోడ్డు లో చాలా రోజుల మురికి కాలువ కల్వర్టు విరిగి పెద్ద గుంత ఏర్పడింది.నిత్యం రద్దీగా గా ఉండే ఈ రోడ్డులో స్కూల్ బస్సులు,స్కూల్ పిల్లలు, వృద్ధులు ప్రయాణిస్తుంటారు. నిత్యవసర సరుకుల కొరకు అంగడి బజారుకు టారు.స్కూలుకు వెళ్లే పిల్లలు, వృద్ధులు,ద్విచక్ర వాహనాలు ఈ గ పడి అనేక ప్రమాదాలకు గురవుతున్నారు.ఈ గుంత వల్ల పెద్ద ప్రమ జరగకముందే మున్సిపాలిటీ సిబ్బంది స్పందించి మరమ్మత్తులు చే లని కాలనీవాసులు కోరుతున్నారు.

# ప్రజాపాలన విజయోత్సవాలు

## - ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం
## - నియోజకవర్గ ఇన్ చార్జి -వినయ్ రెడ్డి

**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తోందని కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్ ఛార్జి వినయ్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా శనివారం మాక్లూర్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహాలక్ష్మి పథకం 500 కే సిలిండర్, గృహ జ్యోతి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్,సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ,రెండు లక్షల రుణమాఫీ,10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ వర్తింపు..50 వేలకు పైగా ఉద్యోగాలు అమలు




చేసిందని తెలిపారు. మాక్లూర్ మండ లానికి సుమారు 800 ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చా రు.మండలంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులకు రూ.5 కోట్ల నిధులు మంజూరు కానున్నట్లు ఈ సందర్భంలో తెలిపారు. కార్య క్రమంలో మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి

**శంకర్ పల్లి డిసెంబర్ 07(ప్రజాక్షేత్రం):**

అక్రమ కట్టడాలు తొలగించాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు మాశెట్టి చంద్రమణి, మాశెట్టి గౌతమ్, మాశెట్టి అభిలాష్‌లు శనివారం పురపాలక సంఘం కార్యాలయంలో వినతిపత్రంఅందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ పరిధిలోని హైదరాబాద్ రోడ్డు సర్వే నెంబర్ 198 సాయి బాబా థియేటర్ ఎదురుగా అక్రమ కట్టడాలు రోడ్డుకు షెటర్లు కడుతున్నారని తెలిపారు. షటర్లకు ఎలాంటి పర్మిషన్ లేకుండా కడుతున్నారని షటర్ల కట్టడాన్ని వెంటనే నిర్మాణాలను ఆపి వేయాలని కమీషనర్ ను కోరారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటాననిమున్సిపల్‌కమిషనర్‌హామీఇచ్చినట్టువారు పేర్కొన్నారు.






# బడి వైపు ఒక అడుగు పిల్లల భవిష్యత్తులో ముందడుగు

## - తల్లితండ్రులతో ముచ్చట్లు




**ఓర్వకల్ 07 డిసెంబర్ ప్రజాక్షేత్రం**

కార్యక్రమం లో భాగంగా ఓర్వకల్లు మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ఏపీ మోడల్ హై స్కూల్,జూనియర్ కాలేజి లో "తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం" లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాణ్య%శీ% ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి మరియు టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు,టీడీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ తహశీల్దార్ విద్యాసాగర్.ఎంపిడిఓ శ్రీనివాసులు. ఎంఇఓ ఓంకార్ యాదవ్.టీడీపీ మండల అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, గుట్టపాడు సర్పంచ్ మోహన్ రెడ్డి,మండల నాయకులు రామ భూపాల్ రెడ్డి, ఏసోపు, అయూబ్,ఉపాధ్యాయులు, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావితరాల భవిష్యత్తు మీరు బాగా చదువుకొని ప్రయోజకులు కావాలి మీ తల్లిదండ్రుల పేర్లు నిలబెట్టాలి గౌరవప్రదమైన ఉద్యోగాలలో చేరాలి.ఇక్కడికి విచ్చేసిన తల్లిదండ్రులు కూడా మీ పిల్లలు ఏ విధంగా చదువుతున్నారు అని స్కూలుకు వచ్చి సార్ వాళ్ళని అడిగి తెలుసుకోవాలి పిల్లలు బాగా చదివేలా ప్రోత్సహించాలి స్కూల్లో జరిగే పేరెంట్స్ మీటింగ్ కి అటెండ్ అయ్యి పిల్లల గురించి అడిగి తెలుసుకోవాలి అని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు

# ఎమ్మెల్యేల చేత ప్రమాణస్వీకారం చేయించిన సీఎం ఫడ్నవీస్

**ముంబై, డిసెంబర్7ప్రజాక్షేత్రం:**

మహారాష్ట్రలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన విషయం తెలిసిందే. ఆ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ గురువారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతోపాటు డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే , అజిత్ పవార్ లు కూడా ప్రమాణం చేశారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర శాసనసభ శనివారం ప్రత్యేకంగా సమావేశమైంది. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. సీఎం, డిప్యూటీ సీఎంలతోపాటు ఎమ్మెల్యేలంతా శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు.